# విశాలాంధ్ర కృష్ణా జిల్లా

## త్యాగానికి ప్రతీక బక్రీద్ : కొల్లురవీంద్ర

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లింలందరికీ రాష్ట్ర గనులు భూగర్భవనరుల ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక వుల్లింగిపాలెం ఈద్గావద్ద సోమవారం మంత్రి ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు పెద్దఎత్తున జరుపుకునే పండుగ, మక్కా మదీనా యాత్రలు చేస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. అల్లాహ్ ఆశీర్వాదం మన రాష్ట్రంపై మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ముస్లింల సంక్షేమానికి గతంలో తమ ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో పథకాలు ఆగిపోయాయన్నారు. అన్ని విధాల నష్టపోయిన మన రాష్ట్రానికి రాబోయేకాలంలో అల్లా ఆశీర్వాదంతో ముస్లింల సంక్షేమానికి ప్రణాళికా బద్ధంగా మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లిం మత పెద్దలు, ముస్లింలు, స్థానిక నాయకులు బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## గోవధపై ఫిర్యాదు

విశాలాంధ్ర-పెడన : బక్రీద్ పండుగ సందర్భంగా కొంతమంది ముస్లిం పెద్దలు రహస్య ప్రదేశంలో గోవులను తరలించి వాటిని వది స్తున్నారని స్థానిక పోలీస్ స్టేషన్ లో గో సంరక్షక దళం హిందూ బంధువుల ఐక్యవేదిక సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వాట్సాప్ మద్యమాలలో రహస్య ప్రదేశాలలో ముస్లిం పెద్దలు కొంతమంది గోవులను తరలించి వాటిని హతమార్చున్న వీడియో హల్చల్ అయింది దీనిపై స్పందించిన గోసంరక్షణక దళం వారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో మరియు అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేసి హతమార్చిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## యక్షగాన పారిజాతం పుస్తకం ఆవిష్కరణ



విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడినాట్యాచార్యులు, రాజమహేంద్రవరం ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో అధ్యాపకునిగా కొనసాగుతున్న డాక్టర్ పసుమర్తి శ్రీనివాస్ శర్మ (కూచిపూడి) కలం నుంచి జాలువారిన"యక్షగాన పారిజాతం"నాట్య గ్రంధాన్ని సోమవారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆవిష్కరించారు. మైసూరు దత్తఆశ్రమంలో జరిగిన ఈ పుస్తక ఆవిష్కరణ లో స్వామీజీ మాట్లాడుతూ కూచిపూడి కళాకారులకు ఈ గ్రంథం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ అభినందించారు. ఇదే విషయాన్ని గ్రంథరచయిత శ్రీనివాస శర్మ తరపున శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు వెంకటేశ్వర ఫణీ కుమార్.పేర్కొన్నారు. ఈయన కూచిపూడి నాట్యానికి సంబంధించి సర్టిఫికెట్ డిప్లమో కోర్సులలోసిలబస్సులోని నాట్య పాఠ్యాంశాలను ఇంగ్లీషు, తెలుగు మాధ్యమాలలో రూపొందించి నాట్య విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో తీర్చిదిద్దివారిప్రశంసలు పొందుతున్నారు. తాజాగా రచించిన యక్షగాన పారిజాతంపై పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠం ప్రధాన ఆచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, అధ్యాపకులు డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ తదితరులు అభినందించారు.

## లక్ష్మీ బాయ్ కుటుంబానికి మండలి పరామర్శ

విశాలాంధ్ర-అవనిగడ్డ : కేంద్ర దివంగత మంత్రి శివశంకర్ సతీమణి లక్ష్మీబాయ్ మృతికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి, మాజీ గవర్నర్ పి శివశంకర్ సతీమణి లక్ష్మీబాయ్ ఇటీవల మృతి చెందగా హైదరాబాద్లోని తన స్వగృహానికి సోమవారం మండలి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి శివశంకర్ తనయుడు డాక్టర్ వినయ్ కుమార్కు సానుభూతి తెలియచేశారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ శివశంకర్ కుటుంబంతో తన కుటుంబానికి ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, శివశంకర్ తెనాలి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు లక్ష్మీబాయ్ వారితో పాటు అవనిగడ్డ వస్తూ ఉండేవారన్నారు. తనపై ఎంతో ప్రేమాభిమానాలు చూపేవారని, నాటి సంఘటనలు గుర్తుచేసుకున్నారు. లక్ష్మీబాయ్ ఎనిమిది పదుల వయస్సు దాటాక రెండు పి.హెచ్.డి.లు సాధించడం గర్వకారణం అన్నారు. 93 సంవత్సరాల పాటు జీవించిన లక్ష్మీబాయ్ జీవితం ఆదర్శం అని చదువుల తల్లిగా ప్రసిద్ధికెక్కిన లక్ష్మీబాయ్ ఒడిస్సా రాష్ట్రంలోని తొలి పట్టభద్రురాలని చెప్పారు. ఉన్నత విద్యా వంతురాలుగా ఉన్న ఆమె ఎనిమిది పదుల వయస్సు దాటిన నిత్య విద్యార్థిగానే ఉన్నారని కొనియాడారు. బెనారస్, హిందు విశ్వ విద్యాలయంలో ఎం.ఎ చదివిన లక్ష్మీబాయ్ వివాహం తరువాత కుటుంబ బాధ్యతలు నిర్వహించారని వార్ధక్యంలో పరిశోధక విద్యార్థిగా మారారని మండలి చెప్పారు. 80-90 సంవత్సరాల కాలంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి రెండు పి.హెచ్.డి లు డిలిట్ పూర్తి చేశారని చెప్పారు. మొదటి పి.హెచ్.డిలో భాగంగా భగవత్ గీతా, ఆధునిక కాలపు మనిషికి దాని ఔచిత్యం పేరిట 500 పేజీల పరిశోధక పత్రం సమర్పించారన్నారు. 2వ పి.హెచ్.డి 87వ సంవత్సరంలో అందుకున్నారని ఆమె పరిశోధన పత్రానికి ఉస్మానియా యూనివర్సిటీకి బంగారు పతకంతో పాటు జీవన సాఫల్య పురస్కారం అందించినట్లు మండలి చెప్పారు. మహిళా లోకానికి లక్ష్మీబాయ్ ఆదర్శం అన్నారు.

## ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-పెడన : బక్రీద్ పండుగ సందర్భంగా పెడన పట్టణంలో ఈద్గా వద్ద ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని త్యాగ నిరతికి ప్రతీక బక్రీద్ అని దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎమ్మెల్యే బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి ఎండి హమీదుల్లా ( గుజ్రాల్ ) ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పూల బాబు, హన్ను, ఖదీర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సులేమాన్ దాదా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీర ప్రాంత గ్రామాలలో తాగునీటి కటకట

తీరప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది... అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలాయి... వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా అవి ఫలించలేదు... రుతుపవానాలు కూడా వెనుకడుగు వేయడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య మరీ ఎక్కువైంది...

- గ్రామాల్లో అడుగంటిన మంచినీటి చెరువులు
- మొఖం చాటేసిన రుతుపవనాలు
- నూతన ఎమ్మెల్యే 'కాగిత' కు మొదటి పరీక్ష

విశాలాంధ్ర-కృత్తివెన్ను : పెడన నియోజవర్గం కృత్తి వెన్ను మండలంలో త్రాగు, సాగు నీటి కోసం పూర్తిగా కాలువ నీరు మీదే ఆధారపడిన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. సాగునీరు సంగతి దేవుడెరుగు... ప్రస్తుతం కనీసం త్రాగునీరు కూడా దొరికే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయం లో అధికారులు అరకొరగా చెరువులకు నీరు నింపి చేతు లు దులుపుకున్నారు. ప్రస్తుతం గ్రామాల్లోని తాగునీటి చెరువులన్నీ ఎండిపోయే పరిస్థితికి రావడంతో తీవ్ర త్రాగునీటి ఎద్దడి నెలకొంది. మండలంలో ఉన్న దాదాపు అన్ని గ్రామాల్లోనూ తాగునీటి చెరువులు ఎండిపోతున్న పరిస్థితి. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ప్రజలు అడుగు తున్న ప్రశ్నలకు సర్పంచులు సమాధానం చెప్పలేక ముఖం చాటేస్తున్నారు. జూన్ నెలలో రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురిస్తే చెరువులలో నీరుచేరి కొంతవరకు నీటి ఎద్దడి తీరేది. కానీ మండలంలో ఎక్కడ సరైన వర్షం కురవకపోవడంతో చెరువులన్నీ ఎండిపోతున్నాయి. సీతనపల్లి భారీ రక్షిత మంచినీటి పథకం చెరువు కూడా అడుగంటి పోయింది. జూన్ 18వ తేదీ వచ్చినప్పటికీ మండలంలో ఎక్కడా కూడా ఒక్క శాతం వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో నీటి ఎద్దడి తీవ్రమైనది. ఈ పరిస్థితిలో ప్రకాశం బ్యారేజీ నుండి పంటకాలు ద్వారా నీటి సరఫరా చేయడం ఒక్కటే మార్గంగా కనిపిస్తుంది. అయితే నాగార్జునసాగర్ వద్ద నీటినిల్వలు అంతగా లేని పరిస్థితిలో రాబోయే పది రోజుల్లో పంటకాల ద్వారా నీటి సరఫరా దాదాపు అసాధ్యం. ఈ పరిస్థితిలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర కష్టాలు పడే పరిస్థితులు నెలకొన్నాయి. అయితే నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ తీర ప్రాంత గ్రామాలకు తాగునీటి సరఫరా ఒక పరీక్ష కానుంది. ఈ గ్రామాలకు తాగునీటి కోసం పంటకాలువల ద్వారా నీటిని విడుదల చేయించి చెరువులు నింపవలసిన అవసరం ఉన్నది. నీటిపారుల శాఖపై పూర్తి అవగాహనతో పంటకావల ద్వారా నీటి సరఫరా చేసి ప్రజలకు దాహార్తి తీర్చి మొదటి పరీక్షలో నెగ్గుతారేమో చూడాలి.

## మైమరపింపచేసిన 'నృత్యార్చన'

విశాలాంధ్ర-కూచిపూడి: నాట్యక్షేత్రమైన కూచిపూడి అగ్రహారంలో శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం వద్ద శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య వేదికపై సోమవారం నిర్వహించిన కూచిపూడి నాట్య కళాకారుల 'నృత్యార్చన' పండితపామరులను సైతం మైమరిపింప చేశాయి. కూచిపూడి నాట్య కులపతి, చలనచిత్ర అలనాటి నృత్య దర్శకులు వెంపటి పెద్ద సత్యం 41వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులైన వెంపటి సత్యప్రసాద్ (మనవడు) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అతిథులుగా బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు గ్రహీతలు డాక్టర్ చలపతి(వెంకు), డాక్టర్ చెంత రవి బాలకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిపెద్దసత్యం గురించి ప్రసంగించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ(కూచిపూడి) శిష్యురాండ్రు చింతాడ చార్విరాజు, అల్లా జస్మితసాయి, పరసాచంద్రిక, శ్రీపతితేజస్విలు ఆనంద నర్తన గణపతి, చిదంబరస్తవం, చరణములే నమ్మితి (ఆధ్యాత్మిక రామాయణ కీర్తన) అంశాలకు తగిన రీతిలో హావభావాలను కనపరుస్తూప్రదర్శించి పలువురి మన్ననలు పొందారు. వరంగల్కు చెందిన నాట్య కళాకారిణి హిమన్సి చౌదరి కాట్రగడ్డ భామా కలాపంలోని పలు సన్ని వేశాలను ప్రదర్శించి రక్తికట్టించారు. భామా ప్రవేశదరువులో ఆమె చూపిన దర్పం, హోయలు అంశానికి తలమానికంగా నిలిచాయి. అలాగే సిగ్గాయనోయమ్మ అనే అంశం, మదన గోపాలుడు అనే అంశంలో విరహవేదన, శ్రీమత్ రత్నాకర పుత్రిక.. అంటూ లేఖ రాసే సన్నివేశాలలో ఆమె చూపిన హావభావాలుకు ప్రేక్షకులు ఆనంద పరవశులైనారు. శ్రీ కనకదుర్గ నృత్యమందిర్ నిర్వాహకురాలు ఎల్లాజోశ్యుల అనురాధ (విజయవాడ) శిష్యబృందం శివుడు తాండవమాడెను, మోహిని భస్మాసుర యశగానంలోని మోహిని దరువు, కామాక్షి స్తుతి, రామదాసు కీర్తన పలుకే బంగారమాయనా, సంగీత సామ్రాజ్యసంచారిణి అంశాలు ప్రదర్శించి ప్రేక్షకులను రంజింప చేశారు. శ్రీ నాట్య తరంగిణి కూచిపూడి డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకురాలు మలిశెట్టి అనూష నాయుడు(విజయవాడ) శిష్య బృందం శివాష్టకం, దశావతారశబ్దం, సరస్వతీ స్తోత్రం, తరంగం, అన్నమాచార్య కీర్తనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో 100 మందికి పైగా పాల్గొన్న కళాకారులను నిర్వాహకులు ప్రశంసాపత్రాలతో, జ్ఞాపికలతో సత్కరించారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-పమిడిముక్కల: సమానత్వాన్ని, సమైక్యతను పరిరక్షించే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక ని మత గురువు మౌలానా మీర్జా ఇబ్రహీం అలీ తెలిపారు. సోమవారం మండలం లోని అలినఖీపాలెం, ఫత్తేలంక, వీరంకి, మేడూరు వీరంకిలాకు కపిలేశ్వరపురం గురజాడ తదితర గ్రామాల్లోని ముస్లింలు బక్రీద్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలినఖీపాలెం లోని పెద్ద మసీదు "మజ్జీద్ హుస్సేన్ జామియా" గురువులు మాట్లాడుతూ హజ్రాతె ఇబ్రహీం మరియు హజ్రత్ ఇస్మాయిల్ ప్రవక్తల యొక్క త్యాగాలకు ప్రతీకగా పండుగ జరుపుకుంటారని తెలిపారు. అల్లాహ్ పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి ఎదుటివారికి సహాయం అందించాలని సేవాభావమే ముఖ్యమని తెలిపారు. నమాజ్ అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- త్యాగానికి ప్రతీక పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకునే పండుగ, మక్కా మదీనా యాత్రలు చేస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. అల్లాహ్ ఆశీర్వాదం మన రాష్ట్రంపై మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ముస్లింల సంక్షేమానికి గతంలో టిడిపి ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో పథకాలు ఆగిపోయాయన్నారు. అన్ని విధాల నష్టపోయిన మన రాష్ట్రానికి రాబోయే కాలంలో అల్లా ఆశీర్వాదంతో ముస్లింల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా మరిన్ని సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పలువురు ముస్లిం సోదరులు, స్థానిక నాయకులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

### మొవ్వ మండలంలో బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో సోమవారం బక్రీదు వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లింలు నిర్వహించారు. త్యాగం, భక్తి, విశ్వాసంకు ప్రత్యేక బక్రీద్ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సోదర భావాన్ని తలుచుకుంటూ ముస్లింలు ఈద్ ముబారక్ వేడుకలను నిర్వహించుకున్నారు. మండలంలోమొవ్వ, నిడుమోలు, భట్లపెనుమర్రు, కోసూరుతురకపాలెంగల ఒక్కొక్క మసీదులో, కాజలోని రెండు మసీదులలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మసీదులలో ఇమాముల ఆధ్వర్యంలో నమాజులు చేసుకుని కురాన్ పఠించి బక్రీద్ విశిష్టాన్ని వివరించారు. అలాగే ఈద్ ముబారక్ శుభాకాంక్షలు. పేద వర్గాలకు దానధర్మాది కార్యక్రమాలు నిర్వహించారు.

## చల్లపల్లిలో నేతల సంబరాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజలకిచ్చిన హామీల అమలులో భాగంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన తొలి ఐదు సంతకాల ద్వారా పేదలు, వృద్ధులు, యువత, రైతుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపటంతో చల్లపల్లిలో సంబరాలు అంబరాన్నంటాయి. చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం చల్లపల్లి ప్రధాన సెంటర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు అభిషేకాలు చేశారు. ఆవు నెయ్యి, ఆవు పాలు, పూలతో వినూత్నంగా అభిషేకాలు నిర్వహించి జేజేలు పలికారు. అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తనయుడు, యువనేత మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, నిడమానూరి దిలీప్కుమార్, షేక్ నబీఘోరి, వేమూరి గోవర్ధన్, గుత్తికొండ వంశీకృష్ణ, మోర్ల శివ, రావి రాజేశ్వరరావు, తాతా ప్రదీప్, జనసేన నేతలు ఉస్మాన్ షరీఫ్, సోమిశెట్టి రాఘవేంద్రరావు, పసుపులేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రవక్తల త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-చల్లపల్లి : ఇస్లాం ప్రవక్తల త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండుగ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువనేత మండలి వెంకట్రామ్ అన్నారు. సోమవారం చల్లపల్లి మహమ్మదీయ మసీదులో బక్రీద్ పర్వదిన వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయాన్నే మసీదుకు వచ్చిన వెంకట్రామ్ ముస్లింలకు స్వీట్లు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు ఖుర్బాని దానం చేయటం ద్వారా నిరుపేద ముస్లింలు కూడా పండుగ సంతోషంగా జరుపుకోవాలనే ఆకాంక్ష స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి రావి చిట్టి, తెలుగుయువత జిల్లా నేత మోర్ల శివ, జనసేన నేతలు పసుపులేటి రవికుమార్, సోమిశెట్టి రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

### సోదరభావంతో మెలగాలి

విశాలాంధ్ర-ఘంటశాల: త్యాగాలకు ప్రతీక భక్రీద్ అని ముస్లిం మత గురువు మహ్మద్ ఇస్మాయిల్ అన్నారు. ఘంటశాల చిన్న మసీదులో అంతర్జాతీయ అహ్మదియ ముస్లిం జమాత్ ఆధ్వర్యంలో సోమవారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో భక్రీద్ పండుగను పురస్కరించుకొని అల్లాకు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతగురువు మహ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ భక్రీద్ ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ వివరించాలనీ, నీకున్న దానిలో నీకంటే పేదవారికి దానమివ్వాలనీ ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలనీ ఈ విషయాలు వివరించటానికి అల్లా దేవుడు హజ్రత్ మహ్మద్ ను అవతరింపజేసాడన్నారు. కృష్ణాజిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీమ్ సాబ్, షేక్ జాకీర్ హుస్సేన్, షేక్ ఆనీస్, షేక్ ఖాలీషా, షేక్ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- విద్యార్థుల భవిష్యతుపైనే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక సారించారని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బంటుమిల్లి టిడిపి కార్యాలయంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు అధ్యక్షతన సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానం నిలబెట్టుకుంటూ అధికారం చేపట్టిన త్వరితగతిలోనే మొదటి సంతకం మెగా డీఎస్సీ, భూ యాక్ట చట్టం రద్దుచేయడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధీకరణ, అవ్వ తాతలకు 4000 పెన్షన్లు పెంచుతూ మరియు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట స్కిల్ డెవలప్మెంట్ ఫైల్ పై సంతకం చేశారని అన్నారు. అంతేకాకుండా పోలవరం పర్యటించి అధికారులతో సమీక్ష రివ్యూ చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు .చంద్రబాబు పరిపాలనలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి మార్గంలో దూసుకుపోవడం తధ్యమని, ప్రజల స్థితిగతులు కూడా మార్పులు సంభవించి సంతోషంగా వారి జీవనం మానుగాడు కొనసాగుతుందని కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను కూడా దృష్టి సారించి ప్రతి సమస్యను పరిష్కార దిశగా తీసుకువెళ్ళి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సినియర్ నాయకులు ఇల్లురి లీలాకృష్ణ, బొర్ర కాశీ, రేవు గోపాలకృష్ణ, జొన్నలగడ్డ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షలతో పాఠశాలలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాలలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన యువిఆర్ గొర్రె పాటి పాఠశాల మొదటి బ్లాక్ను ఘంటసాలకు చెందిన ప్రవాస ఆంధ్రులు గొర్రెపాటి రంగనాథబాబు అమెరికా నుంచి జూమ్ ద్వారా సందేశం ఇచ్చి సోమవారం ప్రారంభించారు. ఎన్నారై రంగనాథబాబు జూమ్ ద్వారా మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులందరూ చదువుకొని పురోభివృద్ధి చెందామని, అలాగే ఘంటసాలతో పాటు పరిసర ప్రాంతాల కుటుంబాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ధ్యేయంతో ఘంటసాలలో యు వి ఆర్ గొర్రెపాటి స్కూల్ ను తమ తల్లిదండ్రులు ఉదయభాస్కరమ్మ వెంకట్రాయలు పేరు మీదుగా నిర్మించామన్నారు. మొదట గౌతమ బుద్ధుని చిత్రపటం వద్ద బౌద్ధ సాంప్రదాయాలతో బౌద్ధ గురువు బంతేజ విశేష పూజలు చేసి రంగనాద్బాబు జూమ్ ద్వారా ప్రారంభానికి కర్తగా వ్యవహరించారు. జడ్పి మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతములో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్మించిన ఈ స్కూల్ సద్వినియోగం చేసుకొనాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల యు వి ఆర్ గొర్రెపాటి స్కూల్ ప్రిన్సిపల్ లోయ నాగేశ్వరరావు, చల్లపల్లి విజయ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ నాగళ్ళ భీమారావు , ఏవో డి.జవహర్, ఇంజనీర్ ఎస్ వరదారావు, గొర్రెపాటి ఫౌండేషన్ ప్రతినిధులు కొండపల్లి రామకృష్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

# ప్రభుత్వశాఖల్లో ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలతో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. విస్సన్నపేటలో జరిగిన వైఎఫ్ ముఖ్యనేతల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం యువతకు ఉద్యోగాల కల్పన, నిరుద్యోగులకు భృతి హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ రెండు సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. తొలుత రాష్ట్రంలో ఉన్న ఖాళీల వివరాలు, వాటి భర్తీకి తీసుకునే చర్యలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నిరుద్యోగ యువకునికీ నెలకు కనీసం రూ.3వేలు భృతిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వైఎఫ్ చేపట్టనున్న ఆందోళన ప్రణాళికలను వివరించేందుకు జూన్ 30వ తేదీన విస్సన్నపేటలో మండల మహాసభ నిర్వహించనున్నామని, యువత దీనిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లంకా గోవిందరాజులు, షేక్ సుభాని, మండల కన్వీనర్ ఎస్.రాజేష్, కో కన్వీనర్ జి.నాగరాజు, సీపీఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు, నాయకులు గంగాధరరావు, కేశవ, దానయ్య, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

## విలువైన వస్తువులకు జగన్ లెక్కచెప్పాలి : రఘురామ్

విశాలాంధ్ర-విజయవాడ: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇంట్లో ఉన్న ఫర్నీచర్, విలువైన వస్తువుల లెక్కలను ప్రభుత్వానికి అప్పజెప్పాలని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టినా జగన్‌కి ప్రజల సొమ్ము మీద మోజు తీరలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి క్యాంపు కార్యాలయాన్ని సచివాలయ ఫర్నిచర్‌తో నింపేసాడని పదవి ఊడిపోయాక ఆ ఫర్నిచర్ తిరిగి ప్రభుత్వానికి ఇచ్చివేయకుండా సొంత ఇంట్లో ప్రభుత్వ సొమ్ముతో సకల సౌకర్యాలు అమర్చుకొని ప్రజాధనాన్ని లూటీ చేశారని మండిపడ్డారు. అసెంబ్లీలో ఉన్న ఒక కుర్చీ, సోఫా తన క్యాంప్ కార్యాలయంలో ఉందని మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌పై కేసు పెట్టిన వైసీపీ ప్రభుత్వం.. ఆయనను దొంగగా ముద్ర వేసి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించి కోడెల మరణానికి జగనే కారణమని ఆరోపించారు. ఇప్పుడు ఏకంగా జగన్ ఇంట్లోనే ప్రభుత్వ ఫర్నీచర్ ఉంటే ఏం సమాధానం చెబుతారని ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారని తెలిపారు. జగన్ క్యాంపు నివాసానికి సెక్యూరిటీ, ఫర్నీచర్ రూపేన రూ. 15 కోట్ల 65 లక్షల వ్యయం చేసి ప్రజాధనాన్ని లూటీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఇప్పుడు తన క్యాంపు కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ ఫర్నీచర్‌ను జగన్ ఎందుకు వెనక్కి పంపలేదని ఇప్పటికైనా ఫర్నిచర్ ను వెంటనే ప్రభుత్వానికి అప్ప చెప్పాలని రఘురామ్ డిమాండ్ చేశారు.

# కోపంతో ఇల్లు కూల్చివేశారు

### మాజీ కార్పొరేటర్ జగదీష్ శిరోముండనం చేసుకుని అర్థనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ: గత ఎన్నికల్లో వైసీపీ తరపున ప్రచారం చేశాడనే కోపంతో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అనుచరులు తన భవనాన్ని జేసీబీలతో కూల్చివేశారని మాజీ కార్పొరేటర్, దళిత వైసీపీ నాయకుడు నందెపు జగదీష్ ఆరోపించారు. భవనాన్ని కూల్చిన ఘటనపై తీవ్ర మనస్తాపం చెందిన జగదీష్ సోమవారం కూల్చిన భవనం ముందు కూర్చుని శిరోముండనం చేయించుకుని అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని జగష్ భార్య కూడా శిరోముండనం చేయించుకోవటాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ గతంలో తాను తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ఈ భవనం ప్రారంభోత్సవం అప్పటి ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చేశారని గుర్తుచేశారు. తాను ఎన్నికల్లో వైసీపీ తరఫున ప్రచారం చేశాననే అసూయతో అధికార వచ్చిందనే మదంతో ఇలా భవనాలను కుప్పకూల్చారని ఆరోపించారు. దీనిపై సీఎం చంద్రబాబుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. దళిత వైసీపీ నాయకుడిగా ఉండటం నేను చేసిన తప్పా... బోండా ఉమా బోండా దాదాగిరికి అధికారం తోడవడంతో ఇటువంటి అన్యాయాలు ముందు రోజుల్లో ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తనకు న్యాయం జరగకపోతే చేసుకున్న శిరోముండనంతో పాటు నా కుటుంబ సభ్యులకి శిరోముండనం చేసుకొని నిరసన తీవ్రతరం చేస్తానని హెచ్చరించారు.

## అభివృద్ధి, ఉత్పాదకశక్తి పెంపుపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, వివిధ ఉత్పత్తుల ఉత్పాదక శక్తి పెంపుదలపై దృష్టి సారించాలని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. విస్సన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న అభివృద్ధి నిరోధక ప్రభుత్వాన్ని ఓడించటం ద్వారా సత్ఫలితాలను అందించారన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వాల ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధన సాకారమవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు విస్సన్నపేటలో మరణించిన షేక్ నబీ, డా.జి.వీరభద్రరావు కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఆయనతోపాటు స్థానిక బీజేపీ నాయకులు పోలే శాంతి, తోకల సుమ, పి.రామచంద్రరావు, అబ్బినేని బాబు, తాళ్ల శ్రీనివాసరావు, మేడా కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక భగవద్ రామానుజ గోష్టి ఆధర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు దుప్పట్లను అందజేశారు. సోమవారం పట్టణంలోని పురాతన దేవాలయమైన శ్రీ భూ గోదా సమేత చెన్నకేశవ స్వామి వారి ఆలయ ఆవరణలో ఏకాదశి పర్వదిన సందర్భంగా గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు అనంతరం స్వామి అమ్మ వార్లకు నూతన వస్త్రాలతో తీర్చిదిద్ది వివిధ పరిమళభరిత పుష్పమాలలతో అలంకరించి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ విశేష అభిషేకాలు పూజాది కార్యక్రమాలలో కూడా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో శ్రీరాం సిద్ధు, భగవత్ రామానుజ గోష్టి ప్రతినిధులు ఆకుల స్వాతి కుమార్ విజయ దంపతులు, వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు ,చెన్నకేశవ స్వామి వారి భక్త బృందం, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే తాతయ్య

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పట్టణ శివారు పాలేటి తీరంలో కొలువై ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేతకాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయం (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) భక్తులతో కలిసి పరిశీలించారు. సోమవారం ఆలయ ఆవరణలో స్వామివారి గర్భాలయ నిర్మాణ పనులను ఆలయ ప్రవేట్ కమిటీ ప్రతినిధులతో కలిసి పరిశీలించి ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చు మరియు గర్భాలయం ఎంత ఎత్తులో నిర్మిస్తున్నారు. ఆలయానికి సంబంధించిన ప్లాను ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ క్షేత్రమైన ఈ ఆలయం పునఃనిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - మంత్రి లోకేష్‌కి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు వినతి

విశాలాంధ్ర-తాడేపల్లి: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు పెంపుదల చేయాలని, విద్యార్థి మెస్‌చార్జీలు పెంచాలని, అర్ధాంతరంగా తొలగించే విధానాన్ని అరికట్టి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, స్కూల్స్ స్కావెంజర్స్‌కు వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, పార్ట్ టైం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం తాడేపల్లి ఉండవల్లిలోని ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 86,500 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద మహిళలు మధ్యాహ్న భోజన పథకంలో గత 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నారని వారికి వేతనాలు పెంచడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వారి శ్రమను దోచుకుందని ఆరోపించారు. ఎన్నో సార్లు ఆందోళనలు చేసిన ఒక్క రూపాయి వేతనం కూడా పెంచలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 134 ఆదర్శ పాఠశాల వసతి గృహాల్లో పనిచేస్తున్న దాదాపు 1200 మంది ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగు లను రెగ్యులర్ చేయాలని, వారికి వేతనాలు పెంచాలని, మహిళా కార్మికులకు 24/7 గంటల పని విధానాన్ని తొలగించి, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, హాస్టల్ సిబ్బంది సంఖ్యను పెంచాలని, మినిమం టైం స్కేల్ వర్తింపజేసి వారి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని మంత్రి నారా లోకేష్‌కి వినతి ద్వారా కోరారు. ఈ సందర్భంగా నారా లోకేష్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-తిరువూరు: ఈద్-ఉల్-ఆదా "బక్రీద్ పర్వదిన సోమవారం పట్టణంలోని ఈద్గాహ్ వద్ద ప్రత్యేక ప్రార్ధనలు. ఇస్లాం మతగురువు రీజ్వీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు. అధిక సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు. ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె.నాగుల్ మీరా, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.సుభాని, ఏఐటీయూసీ తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె నాగుల్ మీరా( కార్పెంటర్) ,ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.ప్రత్యేక నమాజ్ కొరకు ఈద్గాహ్ లో వసతులు ఏర్పాటు చేసిన మస్జిద్ కమిటీ సభ్యులు.ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీసులు.

## ఆటో ట్రాన్స్మిషన్ తో స్కోడా కుషాక్ ఆనిక్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్ ): స్కోడా ఆటో ఇండియా తమ నిరంతర వ్యూహాల్లో భాగంగా, 5-స్టార్ సేఫ్ ఫ్లీట్లో మరో అప్డేట్ ను అందించింది. అదే కుషాక్ ఆనిక్స్ ఏటీ. స్కోడా అభిమానులు, వినియోగాదరులకు అధిక విలువను అందించే లక్ష్యంతో ఆనిక్స్ ను అందిస్తుంది. నిజానికి వినియోగదారుల ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈ కారుని 2023 మొదటి త్రైమాసికరంలో విడుదల చేశారు. ఇప్పుడు స్కోడా ఆటో ఇండియా, తాజాగా వినియోగాదురుల ఫీడ్ బ్యాక్ ఆధారంగా, ఇప్పుడు కుషాక్ ఆనిక్స్ లో ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ ను ప్రవేశపెట్టింది. అంతేకాదు సరికొత్త ఫీచర్లతో మరింత మెరుగుపరిచింది.

## ‘ప్రజాదర్బార్’లో వినతులు

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కు అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు ఉండవల్లి లోని నివాసానికి చేరుకుని నారా లోకేష్‌కు తమ సమస్యలు విన్నవించుకుంటున్నారు. ఉదయం 7 గంటల ప్రాంతానికే వందలాదిమంది ప్రజలు వినతిపత్రాలతో ఇంటివద్ద బారులు తీరుతున్నారు. మంగళగిరి ప్రజలను తమ కుటుంబసభ్యులుగా భావించే లోకేష్ ప్రతిఒక్కరి సమస్యను వింటూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. సోమవారం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలపై యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, బదిలీల కోసం ఉపాధ్యా యులు, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగుల నుంచి వినతులు అందాయి. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న లోకేష్ సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతానంటూ భరోసా ఇవ్వడంతో మంగళగిరి ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## జగన్ ఇంటి వద్ద ఆంక్షలు తొలగింపు

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి లో మాజీ ముఖ్య మంత్రి, వైసీపీ అధినేత జగన్ ఇంటి వద్ద గతంలో రోడ్డుకు అడ్డుగా ఏర్పాటు చేసిన బారికేడ్లను, పోలీసు చెక్‌పోస్టులను అధికా రులు తొలగించారు. దీంతో దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు, తదితర ప్రాంతాలకు వెళ్లడానికి ప్రజలకు దారి కష్టాలు తప్పాయి. జగన్ ముఖ్యమంత్రి కాగానే తాడేపల్లిలో ఆయన నివాసం వెనుక రోడ్డును మూసేశారు. అంతేకాకుండా అడ్డంగా బారికేడ్లు, పోలీసు చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జగన్ నివాసం వద్ద రోడ్డుకు అడ్డుగా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో

సీతానగరం నుంచి రేవేంద్రపాడు, దుగ్గిరాల, తెనాలి వైపు వెళ్లడానికి ప్రజలకు దారి లేకుండా పోయింది. దీంతో ప్రజలు ఒకటిన్నర కిలోమీటర్లు దూరం అదనంగా వెళ్లాల్సి వచ్చేది. జగన్ నివాసం వెనుక నాలుగు లైన్ల రహదారితో పాటు పక్కనే కాలువపై ఉన్న రహదారిలో సైతం జనం రాకపోకలను అనుమతించలేదు. దీనివల్ల తాడేపల్లి నుంచి కుంచనపల్లి, వడ్డేశ్వరం, గుండిమెడ, మెల్లెంపూడి, రేవేంద్రపాడు వెళ్లేవారం దరూ చుట్టూ తిరిగి వెళు తున్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో ప్రజలు విన్నవించారు. ఇప్పటికైనా జగన్ నివాసం వెనుక ఉన్న రోడ్డులో రాకపోకలకు అనుమతించాలని అభ్యర్థించారు. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు జగన్ నివాసం వెనుక రోడ్డులో బారికేడ్లను తొలగించారు.

## మోడీ పాలన భారతదేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం

### - రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మోదీ పాలన వల్ల ఆంధ్రప్రదేశ్-తెలంగాణా రాష్ట్రాలకు పెను ప్రమాదమని, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ)వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో గల సంపదను దోచుకోవటానికే మోదీ సర్కార్ దృష్టి సారిస్తుందని, కార్పొరేట్లకు, గుజరాతీయులకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా సంపదను, మేధస్సును దోచి పెట్టాదానికే మోదీ సర్కార్ నిరంతరం పని చేస్తుందని ఆరోపించారు. ఈ దేశం నుంచి మోడీని భారతీయులు సాగనంపకపోతే భారత్‌కు అత్యంత ప్రమాదం పొంచి ఉంటుందన్న విషయాన్ని భారతీయులు గ్రహించి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులను ప్రోత్సహించాలని కోరారు.

## పల్లా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు : అల్లాడి

విశాలాంధ్ర- కంచికచర్ల: టిడిపి సారథిగా పల్లాస్ శ్రీనివాసరావును నియమించడం పై కంచికచర్ల రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పీఠాన్ని కట్ట పెట్టిన తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ పార్లమెంటు అధ్యక్షుడిగా సమర్థంగా పనిచేసిన పల్లా తన నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఇప్పటి వరకు టీడీపీని నడిపించడంలో అద్భుత పనితీరు కనబరిచిన పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడిని అల్లాడి అభినందించారు. తెలుగు దేశం పార్టీని రాష్ట్రంలో ఇంకా బలోపేతం చేసేందుకు పల్లా శ్రీనివాసరావు కృషి చేయాలని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు కోరారు.

## బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-వీరులపాడు: ఇస్లాం మత సంప్రదాయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే వేడుకులలో బక్రీద్ కూడా ఒకటి.మండలం లో ఉన్న ముస్లిం లు అందరూ సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో ఈద్గా వద్ద సామూహికంగా ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మసీదు ప్రెసిడెంట్ హుస్సేన్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని సామరస్యం, ఐక్యతను పెంపొందిస్తుందని ఆయన అన్నారు.

# అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు : మంత్రి

విశాలాంధ్ర-మంగళగిరి: జనసేన పార్టీ విజయం కోసం అంకితభావంతో కష్టపడి పనిచేసిన నాయకులకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనను కలిసిన నాయకులకు హామీ ఇచ్చారు. తెనాలిలో ఘనవిజయం సాధించి రాష్ట్ర పౌరసరఫరాల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాదెండ్ల మనోహర్‌ను జనసేన నాయకులు కంకణాల శంకర్ సోమవారం కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ పార్టీకోసం పనిచేసిన అందరినీ గుర్తించి, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళతామన్నారు. కూటమి ప్రభుత్వం లో ఇచ్చే నామినేటెడ్ పదవుల్లో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలని అధ్యక్షుల వారిని కోరుతానన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలసి సత్కరించిన వారిలో జనసేన నాయకులు తేజ, కంకణాల హనుమంతరావు, చెన్నం వీరాంజనేయులు, బూనం రామారావు తదితరులు ఉన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి అభినందనలు తెలిపిన ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు

విశాలాంధ్ర-తుళ్లూరు : సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి మంత్రిగా బాధ్య తలు తీసుకున్న సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్, ట్రైబల్ ప్రజా సమైక్య జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్ప నాయక్ కలిసి అభినందనలు తెలిపారు. నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆదివాసి గిరిజన అభివృద్ధి కోసం సంక్షేమం కోసం కృషి చేయాలని, గిరిజన గ్రామాలు తాగునీటి విద్య వైద్యం మెరుగైన వసతులు కల్పించి ఎస్టీ సప్లై సబ్ ప్లాన్ నిధులు గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు పెట్టాలని కోరారు. విద్యార్థులకు సంక్షేమ హాస్టల్‌లో మెరుగైన పౌష్టిక ఆహారం అందించాలని, సంక్షేమ హాస్టల్లో గిరిజన పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని మంత్రిని కోరారు.

## ఎమ్మెల్యే సౌమ్యకు బక్రీద్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నందిగామ: బక్రీద్ పండగ సందర్భంగా నందిగామ నియోజకవర్గ ముస్లిం సోదరులు స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ కరిముల్లా మరియు 6వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.